ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 29 మార్చి, 2025 | పేజీలు : 06



వివరాలు మెయిన్‌లో

**ప్రణాళిక బద్ధంగా నల్లగొండ పట్టణం అభివృద్ధి**

# విద్యుత్ సరఫరాలో అంతరాయం..

### కనిపిస్తున్న నిర్వహణ లోపం
### క్షేత్ర స్థాయిలో విద్యుత్ లైన్లను పర్యవేక్షించాలి



**ప్రజాపక్షం/నందికొండ:** వర్షం లేదు, ఈదురు గాలులు లేవు, అయినా సరే ప్రతిరోజు గంటల తరబడి విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయం పక్కనే ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఉండి, పుష్కలంగా కరెంట్ ఉన్నా కూడా నందికొండ మున్సిపాలిటీలో అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరాను చేయడంలో విద్యుత్ శాఖ పూర్తిగా విఫలమవుతోంది.ప్రతీ రోజు వేళాపాళా లేకుండా ఎడాపెడా విద్యుత్ కోతలు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని స్థానికంగా విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడటంతో పరీక్షలు వ్రాస్తున్న పదో తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని పక్కనే అతిపెద్ద రిజర్వాయర్ ఒకవైపు, ప్రధాన అతి పెద్ద జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మరోవైపు ఉండి కూడా ఇదేంటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. అర్ధాంతరంగా కరెంట్కోతతో దోమలు దండయాత్ర చేస్తున్నాయని దానితో తాము ఇబ్బంది పడుతున్నామని ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు అల్లాడిపోతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏవైనా మరమ్మతులు ఉంటే ముందస్తు సమాచారం ఇచ్చి అధికారికంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారు. కానీ అలాంటిదేమీ జరగటం లేదు ఉదయాన్నే పిల్లలు స్కూల్ కి ఉద్యోగస్తులు ఆఫీసులకు వెళ్లే సమయంలో ఇలాఇలా వేళాపాళాలేకుండా కరెంట్ కోతలు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఇదంతా నిర్వహణ లోపం వల్లే జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలంటే విద్యుత్ నెట్ వర్క్ నిర్వహణ, మరమత్తులే అత్యంత కీలకం అవి మొక్కుబడిగా చేయడం వల్లే తరచూ విద్యుత్ సరఫరా లో అంతరాయాలకు కారణమవుతున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు.నిత్యం క్షేత్ర స్థాయిలో విద్యుత్ లైన్లను పర్యవేక్షించాలని ఉన్నతాధికారులు ఆదేశించినా.. కింది స్థాయి అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత ట్రాన్స్కో అధికారులు స్పందించి, అప్రకటిత విద్యుత్ కోతలను నివారించి, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని, స్థానికులు కోరుతున్నారు.



## ఖైదీల హక్కులను కాపాడుతాం

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** జైళ్లలో విచారణలో ఉన్న ఖైదీలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు కూడా హక్కులు ఉన్నాయని వాటి వారికి అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు జిల్లా న్యాయసేవాధికారసంస్థ కృషి చేస్తుందని సంస్థ కార్యదర్శి బండి దీప్తి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా జైలును సందర్శించి అక్కడి వసతులు, వారికి కందించే ఆహారం, ఇతర పరిస్థితులను అధ్యయనం చేశారు.. జైల్లో ఉన్న 157మంది పురుష ఖైదీలు 18మంది మహిళా ఖైదీల తో మాట్లాడి వారి కేసుల వివరాలు అడిగితేలుసుకున్నారు. ఈ సందర్భంగా ఖైదీ లకు అందించే ఉచిత న్యాయ స్వయం గూర్చి వివరించింది. న్యాయవాదిని. ఏర్పాటు చేసువేని భేదాలుకు ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేసి వారి కేసలను నడపనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమలో చిప్ లిగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్ నిమ్మల భీమార్జునరెడ్డి, డిప్యూటీ జైలర్ వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీక

**ప్రజాపక్షం/దేవరకొండ:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం దేవరకొండ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లీం మైనార్టీ సోదరులకు ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, అధికారులతో కలిసి పాల్గొన్న ఎంఎల్ఏ ముస్లీం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఎంఎల్ఏ బాలునాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, ఆర్డివో రమణా రెడ్డి, మునిసిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ సంతోష్‌కిరణ్, సిఐ నర్సింహులు, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ రహత్‌అలి, వెంకటయ్య, యూనుస్, వెంకటేశ్వర్లు, బిక్కు, ఈద్గా కమిటి అధ్యక్షులు అజీమొద్దిన్ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/భువనగిరి:** రంజాన్ వేడుకలలో భాగంగా భువనగిరి పట్టణం వైయస్ఆర్ గార్డెన్స్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవెస్ చిస్తి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధ



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్:** ప్రజా ప్రతినిధుల పదవి కాలంతో ముగియడంతో గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సకాలంలో అందడం లేదు.దీంతో మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు నిధుల భారంతో సతమతమవుతున్నారు.మండల కేంద్రంలో పనిచేస్తున్నా కార్యదర్శులు మాత్రం అప్పులు తెచ్చి మరి ఖర్చు చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు పాటుపడుతున్నట్టు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుండడంతో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి శేఖర్ పారిశుద్ధ్య పనులను మల్టీ పర్పస్ వర్కర్స్ తో వేగవంతంగా పనులు చేయిస్తున్నారు.గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు.స్థానికంగా నివాసం ఉంటూ గ్రామ సమస్యల పై శ్రద్ధ పెడుతున్నారు. ప్రధాన వీధులలో ఉన్న మురికి కాలువలను ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయిస్తున్నారు.వీధులలో ఉన్న చెత్త చెదారాలను గ్రామపంచాయతీ వర్కర్స్ తో శుభ్రం చేయిస్తూ చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు.మండల కేంద్రంలోని వీధులలో స్తంభాల వద్ద వెలగని వీధి దీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని వేయించారు.మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలలో ఉన్న ఐమాక్స్ లైట్లు వెలగకపోవడంతో వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయించారు.గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ల వద్ద కంపచెట్లు ఉండడంతో వాటి తొలగింపుకు చర్యలు చేపట్టారు.కొన్ని వీధులలో మట్టి రోడ్లు గుంతలుగా తయారు కావడంతో అక్కడ ట్రాక్టర్లతో మట్టిని తోలించి చదును చేయించారు. వేసవిలో త్రాగునీరు సమస్య లేకుండా చూస్తున్నారు ,జిపి వర్కర్లతో సకాలంలో పనులు చేయిస్తూన్న పలువురి పంచాయతీ కార్యదర్శులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

## సజావుగా  పది పరీక్షలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** పదవ తరగతి పరీక్షలు జిల్లా వ్యాప్తంగా సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె అశోక్  అన్నారు. శుక్రవారం జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతిక శాస్త్రం పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 111:30గంటల వరకు జరిగినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 11912 మంది రెగ్యూలర్ విద్యార్థులకుగాను 11885 మంది హాజరుకాగా 27 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. 36 ప్రైవేట్ విద్యార్థులకుగాను 31 మంది హాజరు కాగా 5 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. జిల్లాలో ఏలాంటి మాల్ ప్రాక్టీస్ లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు కొనసాగుతున్నాయని చెప్పారు.

## ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న అర్హులైన షెడ్యూల్ కులాల విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తు గడువును మే 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి  అధికారి లత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు telanganaepass.cgg.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలోని కళాశాలల ప్రధానచార్యులు కాలేజికి సంబంధించిన డిజిటల్ కీ రిజిస్టర్ చేయని వారు తమ కాలేజీ లాగిన్‌లో కి రిజిస్టర్ చేసుకొని దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు.

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**ప్రజాపక్షం/నూతనకల్:** మండలంలోని మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మురళిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాక్టర్ పనిముట్లు రోటరీవేటర్ 3, విత్తన విత్తు పరికరం 1, పవర్ ఆపరేటర్ స్ప్రేయర్ 5, బ్యారటి ఆపరేటర్ మందు పిచికారి చేయు పంపులు 5లు 50శాతం రాయితీపై మహిళ రైతులకు అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళ రైతులు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురిని సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బి వెంకటరమణ ముందు హాజరు పర్చగా ఒకరికి జైలు శిక్ష విధింగా మరో ఆరుగురికి రూ. 8వేల జరిమానా విధించారు. అనంతరం ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ మార్చి 27న పట్టణంలో పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఏడుగురు వ్యక్తులు పట్టుబడి చేసినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.




## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు తప్పవు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే వాహనదారులపై కేసులు తప్పవని జిల్లా ఎస్‌పి కె నర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీ సమయంలో పోలీసు సిబ్బంది తీసుకోవాల్సిన భద్రత సామాగ్రిని, బ్రీత్ అనలైజర్ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల తనిఖీ, ఎన్ఫోర్స్‌మెంట్ విధుల నిర్వహణలో సిబ్బంది స్వీయ రక్షణ కలిగి ఉండాలన్నారు. సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే అలాంటి వారిని పరీక్షించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలు ఉల్లగించినవారి వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మోటార్ ట్రాన్స్ ఫోర్స్‌మెంట్ చట్టం నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంగిస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. పోలీసులు జరిమానా విధించేది ప్రజలకు ఇబ్బందులకు గురిచేసేందుకు కాదని కేసవం నిబంధనలు అమలు చేస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి నరసింహ చారి, పట్టణ సిఐ వీర రాఘవులు, ఆర్ఐ నారాయణ రాజు, నరసింహ, ఎస్ఐలు సాయిరాం, బాలు నాయక్, మహేశ్వర్, ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ట్రాఫిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## రైతులపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా శిబిరాలు ఏర్పాటు చేసుకొని నిరసన తెలుపుతున్న పంజాబ్, హర్యానా రైతులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెయు) జిల్లా కన్వీనర్ మండారి డేవిడ్ కుమార్, ములకలపల్లి రాములు, వరికుప్పల వెంకన్న, బూర వెంకటేశ్వర్‌లు, మట్టిపల్లి సైదులులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ సమీపంలో రైతుల శిబిరాలపై దాడిని నిరసిస్తూ ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం పోలీసులతో రైతుల శిబిరాలపై దాడికి పాల్పడడం సరైంది కాదన్నారు. రైతులపై ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని  డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తుందని  ఆరోపించారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెయు నాయకులు షెక్ నజీర్, గంట నాగయ్య, వేల్పుల వెంకన్న, కునుకుంట్ల సైదులు, దాసరి శ్రీనివాస్, మధు, లింగయ్య, పవన్, సుభాని పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్

**ప్రజాపక్షం/యాదాద్రి :** మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్(మిషన్ పరివర్తన) జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావుచే పోస్టర్ లాంచింగ్ చేయించారు. ఈ నషా ముక్త్ భారత్ జిల్లా స్థాయి కమిటీలో ఉన్నటువంటి మెంబర్లయిన పోలీసు, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, ఎక్సైజ్, విద్యా శాఖ, విద్య, వైద్య, సార్ఫ్ న్యూ హోప్ ఎన్‌జీవోలు మత్తు పదార్థాలకు అలవాటు పడినటువంటి యువత పిల్లలు దాని బారి నుండి రక్షించి వారికి మెడికల్ మరియు రిహాబిలిటీషన్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని కమిటీ సభ్యులను కోరారు. అదే విధంగా జిల్లాలోనీ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఏసీపీ లక్ష్మి నారాయణ, సంక్షేమ అధికారి నరసింహా రావు, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, జిల్లా వైద్యఅధికారి మనోహర్, జెడ్పీ సిఈఓ శోభా రాణి, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, సిడిపిఓ జ్యోష్ణ, జిల్లా లీగల్ సెల్ అథారిటీ శంకర్ ప్రకాష్ రెడ్డి, న్యూ హోప్ ఎన్‌జీవో కోమలి, సార్ప్ ఎన్‌జీవో ప్రమీల, సంక్షేమ కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్ శశికళ, యశోద, మిషన్ పరివర్తన కోఆర్డినేటర్ శ్రవణ్, మంజుల, సుమ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం

**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండల పరిధిలోని రేవల్లీ గ్రామపంచాయతీలో నూతనంగా సీసీ రోడ్డు పనులు శుక్రవారం ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంగా కారణంగా వెనుకబడిన మునుగోడు  నియోజకవర్గం లో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్డుల నిర్మాణం, నిటి కొరత లేకుండా బోర్లు వేయిస్తూ నియోజక వర్గ మహిళల కొరిక మేరకు మద్యపాన నిషేధం చేస్తూ పెదలకు సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు వంటి సామాజిక కార్యక్రమాలు చేస్తూ అణునిత్య నీయోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. మాజీ సర్పంచ్ కొన్రెడ్డి వెంకటయ్య జరుగుతున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు సర్పంచ్ తుమ్మలపల్లి చంద్ర రెడ్డి, సర్పంచ్ బట్టు శ్రీను యాదవ్ నాయకులు సైదులు, ఏటెల్లి గిరి, కషిపాక మధు,లింగయ్య, కృష్ణయ్య,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఉపేంద్రకు మాజీమంత్రి పరామర్శ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైద్రాబాద్‌లోని గుడ్ లైఫ్ రెహబిటేషన్ సెంటర్‌లో వైద్యం పొందుతున్న ఆత్మకూర్(ఎస్) మండలంలోనిపాతర్లపహాడ్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆరేంపుల సైదులు భార్య ఉపేంద్రను శుక్రవారం మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, కోణతం సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్  ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషం అన్నారు. ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చినందుకు నేతాజీ యువజన సమాఖ్య సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పందుల కార్తీక్ గౌడ్, మొగుదాల ప్రదీప్, జనగాం నర్సింహ, మొగుదాల సత్తయ్య, మురారి శెట్టి వెంకటయ్య, ఏపూరి సతీష్, ఎండి అక్బర్ అలీ, కొండ శ్రీనివాస్, ఉప్పల నాగరాజు, కొండ శ్రీకాంత్, ఎస్‌కే పాషా, కారోబర్ ముత్యాల చంద్రకాంత్, బైకని నరేందర్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం మరిచిన ప్రభుత్వం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** రాష్ట్ర  ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా ప్రజా సమస్యల పైన పోరుబాట కార్యక్రమం నిర్వహించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరిచిందని, అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం, పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, రాచమల్ల సత్తయ్య, మరిపల్లి మల్లయ్య, శ్రీశైలం తుమ్మలగూడెం గీత కొండ నరసమ్మ ఎరుకల చంద్రకళ,  కల్లమ్మ, ఎట్టమ్మ లక్ష్మీ  ఐలయ్య పాల్గొన్నారు.

## ప్రతీ దివ్యాంగుడూ రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులే

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఎకనామికల్ రిహాబిలిటేషన్ పథకంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి దివ్యాంగులు రాజీవ్ యువ వికాస్ పథకంలో కూడా దరఖాస్తు చేసుకొవచ్చునని యాదాద్రి భువనగిరి జిల్లాలోని అందరు దివ్యాంగులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా  జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కోరారు.



## దాశవ్వకు అండగా ఉంటా

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** నారాయణ పురం మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు దాశవ్వకు గత ఎనిమిది నెలల నుండి వృద్ధాప్య పింఛన్ నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి కవిత విద్యాసాగర్ దాశవ్వకు రూ.10 వేల ఆర్థిక సహాయంను బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, ఉప్పల శ్రీను, రాసాల వెంకటేష్, చిలువేరు శంకర్, జనగాం నరసింహ, సంద శ్రీకాంత్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు మహిళ రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి పాలెం రజిని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళ రైతులు సద్వినియోగం చేసుకోవాలని, కూలీల కొరతను అధిగమించాలంటే వ్యవసాయంలో యాంత్రికరణ అవసరమని, కోదాడ మండలంలోని మహిళ రైతుల ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకని అభివృద్ధిచెందాలన్నారు. కోదాడ మండలానికి కేటాయించిన వివిధరకాల యంత్రాల ట్రాక్టర్ పనిముట్లు, పంపులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## దుస్తులు పంపిణీ




**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని స్థానిక పిఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జమాఇతే ఇస్లామీ హిందు సంస్థ కోదాడ అధ్యక్షులు ఎస్కె ఖాజామియా, వారి మిత్రమండలి ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న ముస్లీం అనాధ పిల్లులకు వస్త్రాలు, డ్రస్సులు బహుకరించినట్లు తెలిపారు. 15 మంది ఆనాథ ముస్లీం పిల్లలకు 11వేల రూపాయల విలువచేసే డ్రస్సులను జమాత్ ఇస్లామీ హిందు ధార్మిక సేవాసంస్థ సభ్యులు అందజేసినట్లు కోదాడ మండల విద్యాధికారి సలీంషరిఫ్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్కేండేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామికి పూజలు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో కంఠమహేశ్వర పండుగ సందర్భంగా మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ మాధవి, నాయకులు కోరే బిక్షపతి, రాజు, బత్తిని నరేష్, శంతన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/కోదాడ:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ సవరణ యాక్టు బిల్లును ఉపసంహరించుకోవాలని మౌలానా అబ్దుల్ ఖాధీర్, రషాది, ముఫ్తి అతార్ మౌలాన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని అన్ని మసీదులలో ఆల్ ఇండియా ముస్లీం పర్సనల్‌లా బోర్డు పిలుపు మేరకు చేతులకు నల్లరిబ్బన్ పట్టీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పట్టణ రహదారిపై వందలాది ముస్లీంలు శాంతియుత నిరసన ర్యాలీనిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లీంలపై కక్షసాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లౌకికవాద వ్యతిరేక చర్యలన్నింటిని లౌకికవా



దులు ఖండించాలన్నారు. ప్రభు త్వం బిల్లును ఉపసంహరించుకోకపోతే యావత్ భారతదేశం ముస్లీం సోదరులంతా ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మతపెద్దలు నయీమ్‌బాయి, మహిమూద్, మజహర్, మహ్మద్ సాబ్, మునీర్, అలీ బాయ్, అబ్బు, అల్తాఫ్,జాకీర్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** ఉగాది,శ్రీరామనవమి సందర్భంగా మారమ్మ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు,నల్లగొండ సూర్య హాస్పిటల్ అధినేత డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు.క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.యువకులు క్రీడలతో పాటు చదువులోనూ రాణించేందుకు తనవంతుగా ఎల్లప్పుడూ ముందుంటానన్నారు.మంచి పని చేసే వారికి తాను ఎల్లప్పుడూ ప్రాధాన్యతను ఇస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమల్ల పరమేశ,గొర్ల శ్రీనివాస్ యాదవ్, గణపురం శంకర్,బొల్లిగోర్ల కొండల్ యాదవ్, వంగాల శ్రీనివాస్ రెడ్డి , బొల్లిగోర్లకోటేష్ యాదవ్, రామావత్ శ్రీను నాయక్ ,అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి,జెల్ల బుచ్చయ్య,వీరమల్ల సతీష్,మద్దిమడుగు అచ్యుత్ కుమార్,నిర్వాహకులు రామావత్ రాగ్యా నాయక్,సంజీవ పాల్గొన్నారు.

## లంబాడీలు సిఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటారు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** లంబాడీల గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లంబాడీలు రుణపడి ఉంటారని మాజీ ఎంపిపి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, మాజీ జెడ్‌పిటిసి రాజేష్ నాయక్, బంజార ఎంప్లాయిస్ సేవా సంఘ్ జిల్లా అధ్యక్షులు పి ధారాసింగ్ నాయక్‌లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీలు తమ భాష అయిన గోర్ బోలి భాషను అధికారికంగా ప్రకటించాలని ఎన్నో పోరాటాలు చేసిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలను గుర్తించి గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ల్



చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని యావత్ గిరిజన జాతి హర్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు నాగు నాయక్, చత్రు నాయక్, వాసు నాయక్, మంగ్యా నాయక్, జి హుస్సేన్ నాయక్, వి వెంకన్న నాయక్, అజయ్ నాయక్, అమృ నాయక్, మహేష్, సైదా, వీరు, లాలు, బాలాజీ, రాంసింగ్, కిషన్ సింగ్ పాల్గొన్నారు.

## యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/బొమ్మలరామారం** :మండల కేంద్రంలోని నూతన యాదవ సంఘం అధ్యక్షులుగా బైరబోయిన రాజు ఉపాధ్యక్షులు నాయిని భాస్కర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రాజు యాదవ్, కార్యదర్శి మేకల శంకరయ్య కురుమ, కోశాధికారి గుదే బాలరాజు కురుమ, కార్యవర్గ సభ్యులు దేశబోయిన ఐలయ్య యాదవ్, దాసరి సాయికుమార్ యాదవ్, రాసాల బాలరాజు యాదవ్, ముక్కర్ల మధు యాదవ్, ఎల్లంల ప్రేమ్ కుమార్ యాదవ్, మల్లెబోయిన మహేష్ అందే మహేష్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మల్లికార్జున స్వామి బీరప్ప స్వామి ఆలయాలను అభివృద్ధి చేసే విధంగా ముందుకు వెళ్తామని గొల్ల కురుమ యాదవ సోదరులందరికీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ గుదే బానరసింహ, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, భైరబోయిన మల్లేష్ యాదవ్, మల్లెబోయిన శ్రీను యాదవ్, దాసరి నవీన్ యాదవ్, మల్లేష్ యాదవ్, అందే మహేష్ యాదవ్, ముక్కర్ల గణేష్ యాదవ్, మేకల బీరప్ప, నరసింహ, కేశపోయిన రవి, సత్యనారాయణ, యాదవ సోదరులు పాల్గొన్నారు.



## కేంద్రం స్వామినాధన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి

**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** కేంద్ర ప్రభుత్వం స్వామినాధన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. రైతు సంఘం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు రొండి శ్రీనివాస్, పుల్లెంల శ్రీకర్, వెంకటాచారి, బత్తుల శైలేంద్ర, పద్మ, సరస్వతి, కన్నయ్య, సీతారాంరెడ్డి, భిక్షం, లక్ష్మ య్య, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు



**ప్రజాపక్షం/కోదాడరూరల్ :** వేసవిలో వర్షాలు లేక, పచ్చిక బయళ్లలో పచ్చిక ఎండిపోయి భూములన్ని బీడుపడీ పశువులకు గ్రాసం కొరత ఏర్పడుతుందని, ఎండుగడ్డి ధరలు మండిపడుతున్నాయని,పశుగ్రాస కొరతను అధిగమించి పశుపోషకాలు తమ పశువులకి పచ్చిమేత అందించడం కోసం నీటి వనరులున్న చోట మేలు జాతి పశుగ్రాసం పెంపకానికి 75 శాతం సబ్సీడీపై అందించడానికి గడ్డిజొన్నలు అన్ని పశువైద్యశాలకి పంపిణీ చేయనున్నట్లు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య తెలిపారు. శుక్రవారం కోదాడలో పశుగ్రాస విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిలో ఒక్కింటికి 98.89 రూపాయల విలువగల పశుగ్రాస విత్తనాలు అవసరం ఉన్న రైతులకు 75 శాతం సబ్సీడీ కిలో 24.70 రూపాయలకే ఇవ్వనున్నట్లు తెలిపారు. రబీ పంట కొయగానే ఆ తేమలోనే పశుగ్రాస విత్తనాలు చల్లుకుంటే మరో రెండు, మూడు తడుల్లో పశుగ్రాస పచ్చిమేత వస్తుందని, ఎకరానికి సరసారి మూడు కోతల్లో 150 నుండి 200 క్వింటాళ్ల టన్నుల పచ్చిమేత దిగుబడి వస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారులు, ఎఇవోలు ఉన్నారు.

## ఇండియన్ మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్‌లో తేజ విద్యార్థులు

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని స్థానిక తేజ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి ఇండియన్ మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్‌లో రౌండ్ రెండులో విజయం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ సోమానాయక్, సెక్రటరీ సంతోష్‌కుమార్ లు తెలిపారు. ఒకటవ తరగతి నుండి లోవిష, మూడవ తరగతిలో బి.సాయికార్తికేయ, నాల్గవ తరగతి నుండి ఎస్‌డి నదీం, ఐదవ తరగతి నుండి కె.విగ్నేష్, ఏడవ తరగతి బి.రక్షిత్, 9వ తరగతి నుండి కె.దేదీప్య, సైన్స్ ఒలంపియాడ్‌లో కె. అమితవ్‌దీర్ ర్యాంకులు రాష్ట్ర స్థాయిలో సాధించినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జానకిరామయ్య, పాఠశాల ఇన్‌ఛార్జి రామ్మూర్తి, రేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## సంక్షేమ పథకాలు అర్హులకు ఇవ్వాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** సంక్షేమ పథకాలు అర్హులకు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ బొమ్మల రామారం మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం అన్నారు. సిపిఐ మండల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న రాజవ్ యువ వికాసం సంక్షేమ పథకాలు అర్హులకు ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, బ్యాంకు రుణాలు 100 శాతం సబ్సిడీ ఇవ్వాలని, ఆన్లైన్ దారా పెట్టుకున్న దరఖాస్తులు ఇబ్బందులు కలవకుండా ఆన్లైన్ ద్వారా అర్హులకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పల్లపు మల్లేష్, తుమ్మల జయమ్మ, వల్లపు ప్రశాంత్, పల్లపు రామకృష్ణ, వల్లపు లక్ష్మి, పల్లపు నరేష్ పాల్గొన్నారు.

## బారీకేడ్ల ఏర్పాటు



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం మెయిన్ రోడ్డు మీద తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో మోటకొండూరు ఎస్ఐ నాగుల ఉపేందర్ ప్రత్యేక చోరవతో శుక్రవారం వైన్స్ ముందు మూడు బారీ కేడ్లు ఏర్పాటు చేయించారు. వైన్స్ సరిహద్దులలో ఇటీవల ట్రాక్టర్ ఢీకొని ఒకరు చనిపోగా, బైక్ పై వస్తున్న వ్యక్తిని కారు డికోని తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బారీ కేడ్లు ఏర్పాటు చేయడంతో ప్రమాదాల నివారణకు మార్గం సులువవుతుందని పలువురు వాహనదారులు అంటున్నారు. గతంలో ముత్తిరెడ్డిగూడెం చౌరస్తాలో ఏర్పాటు చేయగా ఇటీవలనే ముస్త్యాలపల్లి మూలమలుపు దగ్గర బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## 10 లీటర్ల నాటు సారా పట్టివేత

**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని దోనిపాముల గ్రామం శివారులో 10 లీటర్ల నాటు సారాను పట్టుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చండూరు ఎస్ఐ ఎన్.వెంకన్న తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం దోనిపాముల గ్రామం శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా మర్రిగూడెం మండలం దామెర భీమనపల్లి గ్రామం భీమ్లా తండాకు చెందిన రామవత్ సురేష్ తండ్రి బిచ్య అను వ్యక్తి లెంకలపల్లి నుండి దోనిపాముల వైపు స్కూటిపై వస్తున్న క్రమంలో అతనిని ఆపి చెక్ చేయగా అతని వద్ద ప్రభుత్వం నిషేధించిన నాటుసారా 10లీటర్లు గుర్తించడం జరిగిందని అన్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు. మండలంలో ఎవరైన నాటు సారా కాని, బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## రిజర్వేషన్లు ఎత్తి వేయాలని కేంద్ర కుట్ర



**ప్రజాపక్షం/భువనగిరి :** కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలో ఉన్న రిజర్వేషన్లు ఎత్తి వేయాలని చూస్తుందని ఇట్టి చర్యలు అన్నిటిని కూడా మనమందరం ఏకకంఠంతో వ్యతిరేకించాలని జై బాబు, జై భీమ్, జై సమ్మిదాన్ కార్యక్రమ భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ సంధ్య రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కాంగ్రెస్ యొక్క జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని భువనగిరి పట్టణంలోని షాదీ ఖానాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, పిసిసి మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, బెండ శ్రీకాంత్, పిట్టల బాలరాజ్, జిట్ట వేణుగోపాల్ రెడ్డి, వెంకట్ నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కావ్య స్వాతి, శిరీష భువనగిరి వెంకటరమణ, గుర్రాల శ్రీనివాస్ ఎండి సలావుద్దీన్ పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/భువనగిరి :** వచ్చే నెల 12 నుంచి వలిగొండ మండలం శ్రీ మచ్చగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం నుండి విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం రాష్ట్ర నాయకులు వల్లమల్ల కృష్ణ, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్ తెలిపారు. శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విద్యార్థి యువజన నాయకుల సమావేశం బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు ఒగ్గ శివకుమార్, యూత్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరు శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 27 వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదారి స్వామి యాదవ్, శిగ వెంకటేష్ గౌడ్, నాగారం ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, యూత్ వింగ్ నాయకులు అంకెర మురళి, మట్ట ధనుంజయ గౌడ్, ఎండి మున్నా, కంకల మహేష్, ఏర్పుల అరవింద్, పచ్చిమట్ల వంశీగౌడ్, నక్క సందీప్, ఉంగరి నాని, రామకృష్ణ, విద్యార్థి యువజన నాయకులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి సమాజానికి తీరని లోటు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఆంధ్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటివేషనల్ స్పీకర్, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని సియాన్ యూత్ సభ్యులు అన్నారు. ఎంతోమంది నిరుపేదలకు సాయం అందిస్తూ విద్యాధనం చేస్తున్న అతని మరణం సమాజానికి తీరని లోటు అన్నారు. బుధవారం పాస్టర్ ప్రవీణ్ మృతికి సంతాపంగా స్థానిక పెద్ద గడియారం సెంటర్లో సియాన్ యూత్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న రుగ్మతలపై పోరాటం చేస్తూనే క్రైస్తవ సమాజం యొక్క సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న పాస్టర్ ప్రవీణ్ అకాల మృతి సమాజానికి తీరనిలోటు అన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు బిషప్ సమర్పన్ కుమార్, ఘన్సీ, లాజరస్, ఐజాక్ రామ్, డేవిడ్,బెటాలియన్ పాస్టర్ రవి, పాస్టర్ లవన్ కుమార్, సియాన్ యూత్ సభ్యులు ఏఓ సుమన్ రామన్, డి ఈ దుబ్బాసి ప్రేమ్, టీ. ప్రవీణ్ కుమార్, జర్నలిస్ట్ ప్రేమ్, రోషన్, వర ప్రసాద్, విజయ్,ఆంటోని, సొలొమోను, స్టీఫన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉంది



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు రాజ్యాంగనికి విరుద్ధంగా ఉందని డాక్టర్ ఏ ఏ ఖాన్, మహమ్మద్ షాహిద్,లు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా ఆల్ ఇండియా ముస్లిమ్ పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని మదీనా మస్జిద్లో రంజాన్ పవిత్ర మాసం చివరి జుమా నమాజులో నల్ల రిబ్బన్లు ధరించి ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ పార్లమెంటులో ప్రవేశపెట్టి వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని, ఇది సవరణ కాదు సేకరణ కోసం ప్రవేశ పెట్టిన బిల్లుగా ఉన్నదన్నారు.దీని ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ మోహిజ్, ఉమర్ షరీఫ్, సాజిద్, ఆఫీజ్, సుల్తాన్ రెహమాన్. సయ్యద్ అసురఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో రుణాలు




**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుకు సహకరించాలని పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం జరిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పంట రుణాలను సమయానికి ఇస్తున్నామని, కావాల్సిన ఎరువులను అందజేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీధర్, ఆడిటర్ రామ్ నరసయ్య, వైస్ చైర్మన్ జహంగీర్, డైరెక్టర్లు నోముల వెంకన్న, పంజాల వెంకటేశం, తండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## సిసిరోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని చిన్న లక్ష్మాపురం, నాగాయపల్లితండా గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ చైతన్య మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 20 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి, నేటి వరకు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాగాయపల్లి తాజా మాజి ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొమిరిశెట్టి నరసింహులు, గడ్డమీది నిఖిల్ గౌడ్, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, పీన్రెడ్డి నర్సింహా రెడ్డి, కొత్త సత్తిరెడ్డి, పోచయ్య గౌడ్, భూపాల్ రెడ్డి, ఆగభూషి పాల్గొన్నారు.

## అసంపూర్తి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రం నుండి యాదగిరిగుట్ట వరకు చేపట్టిన అసంపూర్తి రోడ్డు నిర్మాణ పనుల వెంటనే చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో దేశ్య కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరిగుట్ట వరకు డబుల్ లైన్ బీటీ రోడ్డు పనుల నిర్లక్ష్యంతో, కొంత దూరం వరకు వన్ వే రోడ్డు ఉండడం వల్ల అనేక ప్రమాదాలు జరుగున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ, గుండెబోయిన వెంకటేశం, నాయకులు కోట నాగరాజు, భూక్య లక్ష్మి, కృష్ణమూర్తి, సంధ్యారాణి పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం స్థానిక పిఏసిఎస్ కార్యాలయం నందు శుక్రవారం సాదాసీదాగా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సభా అధ్యక్షులుగా పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం అధ్యక్షత వహించగా సిఈవో నాగయ్య నివేదికను చదవి సభ్యులకు వినిపించగా సభ్యులు హర్షద్వానాలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రుణాలు తీసుకున్న ప్రతి ఒక్కరు సకాలంలో రుణాలను చెల్లించి సంస్థ ముందకు వెళ్లేందుకు దోహదపడాలని అన్నారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ యాదలక్ష్మి, బ్యాంక్ సిబ్బంది హన్మంతు, మంగ, సోమన్న, డైరెక్టర్లు అంజయ్య, ఉప్పలయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు




**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు హిందూ ముస్లిం సోదరులకు ఉగాది, రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునాథరాజు మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా వచ్చే ఉగాది, రంజాన్ పండుగలు కలిసి రావడం శుభ పరిణామం అని అన్నారు. హిందూ ముస్లింలు కలిసి మెలిసి అన్యోన్యంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కుల మతాల తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, గౌరవం ఇస్తుందని తెలియజేశారు.

## రైతులకు ఎమ్మార్పీ ధరకే ఎరువులు విక్రయించాలి



**ప్రజాపక్షం/అనంతగిరి:** రైతులకు ఎమ్మార్పీ ధరకే ఎరువులు విక్రయించాలని కోదాడ వ్యవసాయ సంచాలకులు యల్లయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఖానాపురం సహకార సంఘంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్టాక్ రిజిస్టర్, సొసైటీ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి రైతు పట్టాదారు పాస్ పుస్తకం తీసుకవచ్చి ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం రైతులను ఏమైనా సమస్యలున్నాయా అడిగి తెలుసుకున్నారు. ఎఇవో వినోద్, రైతులు ఉన్నారు.

## గీత కార్మికుడు మృతి

**ప్రజాపక్షం/మునుగోడు:** ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలని గూడా పూర్ గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన దేశిడి అంజయ్య (70) వృత్తిరిత్య కల్లుగీత కార్మికుడు రోజు మాదిరిగానే కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాస్తూ తాటి చెట్టు నుండి జారిపడి కింద పడగా ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి మెరుగైన వైద్యం కోసం నల్గొండ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించలాగా అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## తాగునీటి సమస్య రావొద్దు

**ప్రజాపక్షం/చండూరు:** తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధతో తాగునీటి సరఫరా ప్రతిరోజు నిర్వహించాలని ఎంపిడిఓ బి. యాదగిరి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపురం గ్రామంలో పారిశుద్ధ్య పనులు , నర్సరీ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ యాదగిరి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రోజు చెత్త సేకరణచేయాలని , గ్రామంలో 100శాతం ఇంటి పన్నులు ఈ నెలాకరు కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో మాధవరెడ్డి, పంచాయితీ కార్యదర్శి పాండురంగం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ** : రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలని, అన్ని రకాల వడ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి వెంటనే బోనస్ చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా జూలకంటి మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతాంగ ఆత్మస్థైర్యాన్ని కుంగతీసే విధంగా వుందని ఆయన విమర్శించారు. ధర్నా కార్యక్రమానికి పాలడుగు నాగార్జున అధ్యక్షత వహించగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి అయిలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, సిహెచ్ లక్ష్మీనారాయణ, వి. వెంకటేశ్వర్లు,గంజి మురళీధర్, పి నర్సిరెడ్డి, మల్లం మహేష్, దండెంపల్లి సత్తయ్య, రవి, శశిధర్‌రెడ్డి, వినోద్, శ్రీను, సరోజ, అనురాధ, శంకర్, చంద్రమౌళి, ఆనంద్, నగేష్, వెంకులు, వెంకన్న, సైదులు, బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/వలిగొండ** : నేడు గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడానికి తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించే చైతన్య యాత్రకు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమ కళాకారులు, తెలంగాణ ఉద్యమ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలుపరిచే దిశగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ చైతన్య యాత్ర లాలాపేట ఉద్యమకారుల రాష్ట్ర కార్యాలయంలో నుండి మొదలై ఈసీఐఎల్ అంబేద్కర్ విగ్ర హం వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.

## ఉచిత పశువైద్య శిబిరం సద్వినియోగం



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్** : తిరుమలగిరి సాగర్ మండలంలోని రంగుండ్ల గ్రామంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ వెంకట్ రెడ్డిలు ఉచిత పశు వైద్య శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పాడి రైతులు తమ పశువులకు పుష్టికరమైన దాన, మందులు, టీకాలు వేయించి రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పాడి రైతులు ఈ ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంగ్గోత్ భగవాన్ నాయక్, మండల పశువైద్యాధికారి పరశురాం ,మార్కెట్ సూపర్వైజర్ అబ్దుల్ ఖలీల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, డైరెక్టర్లు ఆంగోత్ పాండు నాయక్, మోసంగి వెంకటేశ్వర్లు గౌస్ బాబు ఈదయ్య,రఘుపతి రెడ్డి,ఎస్ మంగమ్మ, కాంగ్రెస్ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు ఆంగోత్ బాలు నాయక్ ,శంకర్ నాయక్ ,సర్దార్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/అనంతగిరి:** మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి ఐదు లక్షల రూపాయలు మంజూరైన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్రా పుల్లారెడ్డి, గుర్రం వెంకట రెడ్డి, కొండపల్లి వాసు, బాబునాయక్, దేగ కొండయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, బోడపూడి సత్యనారాయణ, సాదె కోటేశ్వరరావు, దస్తగిరి, సిపిఎం నాయకులు దేవపంగు కృష్ణ, బత్తిని రాజయ్య, లక్ష్మి నారాయణ, నలమాల హరిష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాంతీయ వైద్యశాల ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ ప్రాంతీయ వైద్యశాలను శుక్రవారం డిసిహెచ్ఎస్ డా. మాతృనాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, శానిటేషన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. డయాలసిస్, ల్యాబ్, గైనకాలజీ విభాగాలను పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ విధులకు హాజరవ్వాలని, ప్రభుత్వ ప్రజా వైద్యం పై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డా.రవిప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.





## సామాజిక సేవ అలవర్చుకోవాలి

**ప్రజాపక్షం/ హాలియా:** నేటి యువత సామాజిక సేవ చేయడం విధిగా అలవాటు చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం హాలియాలోని దేవరకొండ రోడ్ లో సుప్రియ బోర్ వెల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికమవడంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కర్నాటి లింగారెడ్డి, కాకునూరు నారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ మహిళకు రూ. 2500 ఇవ్వాలి



**ప్రజాపక్షం/చండూరు:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ వెంటనే అమలు చేయాలని బిజెపి చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఇడికూడ గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరినుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు , అసెంబ్లీ కో కన్వీనర్ కాసోల జనార్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు బొబ్బల మురళమనోహర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నకిరెకంటి లింగస్వామి గౌడ్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు జెట్టి యాదయ్య పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : చౌళ్ళరామారం గ్రామంలో రాముల వారి గుడి దగ్గర రూ.21000 విలువగల సిసి కెమెరాలను గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా అడ్డగూడూరు సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎస్సై నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో శాంతి భద్రతలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు తోట భాస్కర్ రెడ్డి, కురాకుల జయమ్మ, బిఆర్ఎస్ నాయకులు తోట కృష్ణారెడ్డి, అవిరెండ్ల యాదయ్య, గ్రామస్తులు కొమ్మిడి జ్యోతి, తోట సోమలక్ష్మి, కమ్మంపాటి నరేందర్ గౌడ్, మనికాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాపోలు ప్రభాకర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/చండూరు:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజే (ఐజెయు) మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడుగా రాపోలు ప్రభాకర్ నియామకమైన సందర్భంగా చండూరు మర్యాదేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్ ,గౌరవ సలహాదారు గంజి బిక్షం , గంజి అశోక్ కుమార్, చిలుకూరి మణికుమార్, కిరణ్ కుమార్, చిలువేరు చిరంజీవి, మారెపల్లి రాఘవేంద్ర, రవి, భాస్కర్ ,సాయిరాం పాల్గొన్నారు.



## అన్నదానం

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** ప్రతి నెల అమావాస్య రోజున ఎర్రవల్లి శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం ఎర్రవల్లి చౌరస్తాలో అమావాస్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇప్పటికే 20 నెలలుగా విజయవంతంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలి అన్నదే మా అభిమతం. అన్నదాన కార్యక్రమంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలి. అనుకునే దాతలు ఆలయ పూజారి కి లేదా క్రింది ఫోన్ నెంబర్స్‌కి సంప్రదించి కాని వివరాలు తెలియజేయగలరని అన్నదాన కమిటీ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్: 9491940383, 9948276 249.

## ఎల్‌ఓసి చెక్కుల అందజేత

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** పేదల ప్రజల మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో



కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల మండలంలోని పలు గ్రామాల ప్రజలకు ఎల్‌ఓసి చెక్కులను పంపిణీ చేశారు. సీఎం ఆర్థిక తోడ్పాటుతో మెరుగైన వైద్యం పొంది, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సుభాష్, ప్రభాకర్ రెడ్డి, జంబురామన్ గౌడ్, రాజశేఖర్, కుర్మన్న, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

ప్రజాపక్షం/బీబీనగర్ : పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఉపవాస దీక్షలు చివరి రోజు కావడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాస గృహంలో సుమారు 250 మంది ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోలి పింగళి రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులతోపాటు ముస్లిం సోదరులు ఎండి.అక్బర్, ఎండి.మోయిన్ పాల్గొన్నారు.

### బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను

# గ్రామీణ ప్రజలకు తెలియజేయాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి ఫోటోల శ్యామ్ గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ పిలుపు మేరకు నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి పింగళి రెడ్డి, శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలతో పాటు భారత రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియపరచాలని, భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. మహాత్మా గాంధీ పట్ల బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు తెలియజేయాలని దేశం కోసం తమ ప్రాణాల అర్పించిన మహాత్మ జాతిపిత అని తెలిపారు. ప్రధానమంత్రి హోం శాఖ మంత్రి భారత రాజ్యాంగాన్ని మార్చాలని వారి ప్రయత్నాలను తిప్పికొట్టాలని అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చిన నాటి నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సమాన హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీని తెలిపారు. ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన ప్రదయాత్ర చేపట్టి బిజెపి విధానాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీలు బండారు నాగమయ్య గౌడ్, మాజీ సర్పంచులు కడంలత రాజేష్ బాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బద్దం వాదేవరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిఖిల్ రెడ్డి, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్, బాలయ్య, శంకర్, వెంకటేష్, ఉప్పలంచి శ్రీకాంత్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ నియోజకవర్గ ఎంఎల్‌ఏ అభివృద్ధి సాధకులు నిరంతరం పార్టీ, కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తూ ప్రజా పాలనలో ప్రజా సంక్షేమ కోసం పనిచేస్తున్న దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్‌కు మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని దేవరకొండ మాజీ జెడ్పిటిసి మారుపాకుల అరుణసురేష్‌గౌడ్ సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను కోరారు. శుక్రవారం దేవరకొండలో స్థానికంగా వారు మాట్లాడుతూ మంత్రి వర్గ విస్తరణలో లంబాడా సామాజిక వర్గానికి అవకాశం కల్పించి ఆ సామాజిక వర్గంలో సీనియర్ ఎంఎల్‌ఏ, ఎంఎల్‌ఏగా అత్యంత మెజార్టీతో గెలిచి, పాలనపై అపార అనుభవం కలిగిన దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు కచ్చితంగా మంత్రి వర్గంలో చోటు కల్పించి దేవరకొండ అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్, వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డిలు బాలునాయక్‌కు బాసటగా ఉండాలని కోరారు. సిఎం రేవంత్‌రెడ్డి సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అన్ని వర్గాల వారికి మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని కోరారు. పార్లమెంటరీ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచన విధానం మేరకు లంబాడా సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని కోరారు.

## నాణ్యత ప్రమాణాలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు



**ప్రజాపక్షం/ఉండవెల్లి:** ప్రభుత్వాన్ని నిబంధనలు మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో ఉండాలని ఉండవెల్లి మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాశ్వపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం పార్కింగ్ ఇచ్చి లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతివారికి ఇందరిమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టాలని వారు తెలిపారు. బేస్మెంట్ అయిన వెంటనే లక్ష రూపాయలు అమౌంట్ లబ్ధిదారులు ఖాతాలో జమవుతున్నట్లు విడతల వారీగా ఇల్లు నిర్మాణాలు పూర్తయ్య వరకు పూర్తి అమౌంట్ విడుదల అవుతున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని కోరారు. మండలంలోనూ ఒక గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే జయంతిని జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యాభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో హంటర్ కమిషన్ సంప్రదించి విద్యా కోసం నిరంతరం కృషి చేసిన మహాపురుషుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను వచ్చే నెల 11వ తేదీన వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కరపత్రాలు విడుదల చేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్, అలంపూర్ అసెంబ్లీ శశివర్మ తేజ, అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు, అలంపూర్ అసెంబ్లీ కోశాధికారి రాజా రత్నం, రాఘవేందర్, గౌతమ్, బాలు, తిమోతీ పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** నూతనంగా ఏర్పడిన గుడిపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ ఎస్పి మౌనిక లకు శుక్రవారం గుడిపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు అతి త్వరలో తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులకు సూచించారు. వినతి పతంర ఇచ్చిన వారిలో మాజీ ఎంపిటిసి వడ్లపల్లి చంద్రారెడ్డి, బోయసుధాకర్ రెడ్డి, కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి, సముద్రాల పరమేశ,వెంకటస్వామి,పడాల సైదులు, భూతం పెద్ద సైదులు ,నర్సిరెడ్డి,గోలి రవి, నాగరాజు, వెంకట్, హరిబాబు, యాదయ్య ,మహేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజల పక్షం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలిచి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుని తీరుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పోచంపల్లి టైం డై అసోసియేషన్ భవనంలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సమీదాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మండల శాఖ అధ్యక్షులు భారత లవ కుమార్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామమోహన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహా రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లాలయ్య, మద్ది అంజిరెడ్డి, కుక్క దానయ్య పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం రూ.12 లక్షలు

**ప్రజాపక్షం/ నిడమనూరు:** జిల్లాలో పేరొందిన దేవాలయాలలో ఒకటిగాచెప్పబడుతూ కొలిచిన వారి కొంగుబంగారంగా విలసిల్లుతున్న నిడమనూరు మండలం ఇండ్ల కోటయ్య గూడెం వద్ద వెలసిన కోట మైసమ్మ దేవాలయ ఆదాయం 7 నెలల్లో 12 లక్షల 12 వేల995 రూపాయల వచ్చినట్లు ఆలయ ఈవో సిరికొండ నవీన్ కుమార్ తెలిపారు.ఆలయ హుండీని జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె భాస్కరరావు సమక్షంలో శుక్రవారం లెక్కించారు, గత సంవత్సరం సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 2025 మార్చి 28వ తారీకు వరకు ఆలయ ప్రధాన ఉండికి వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా 11 లక్షల 79 వేల 3 వందల ఎనభై రూపాయల నోట్లు రాగా 33 వేల 615 బిల్లలు వచ్చినట్లు తెలిపారు, లెక్కింపు లో ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చవిటి ఆంజనేయులు, సిబ్బంది పి విటల్, రమేష్, యాదయ్య, సభ్యులు పాల్గొన్నారు.

